ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM




fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-08-2025,శుక్రవారం

# ఎర్రకోట వద్ద జెండా ఆవిష్కరించిన ప్రధాని



**.భారతదేశం తన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఎంతో వైభవంగా జరుపుకుంది**

**.ఉదయం 7:30 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు.**

**.“ఆపరేషన్ సిందూర్”బ్యానర్‌తో వేదికపై పూల వర్షం కురిపించింది.**

**న్యూఢిల్లీ,ఆగస్టు15:** భారతదేశం తన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఎంతో వైభవంగా జరుపుకుంది.ఈసందర్భంగా దేశరాజధాని ఢిల్లీలోని ఎర్రకోటకీలకంగా నిలిచింది.సబ్బ హా ఆత్మగౌరవంతో జాతికి పౌరుహిత భావం నింపేలా వేడుకలు కొనసాగాయి.ఉదయం 7:30 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,ఇతర ఉన్నతాధికారులు ఆయనకు ఆత్మీయంగా స్వాగతం పలికారు.అనంతరం మోదీ గారు త్రివిధ దళాలు,ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.జాతీయ పతాకావిష్కరణ తరువాత వాయుసేనకు చెందిన రెండు ఎంఐ17 హెలికాప్టర్లు ఆకాశంలో ప్రత్యేక విన్యాసాలు చేశాయి.ఒకటి భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ గర్వాన్ని పెంచింది.మరొక హెలికాప్టర్ ఆపరేషన్ సిందూర్”బ్యానర్‌తో వేదిక పైపూలవర్షం కురిపించింది. ఈ ప్రదర్శన సాయుధ దళాల త్యాగాన్ని స్మరించేందుకు ఏర్పాటు చేశారు.ఆ పూల వర్షం జాతీయ చైతన్యానికి ప్రతీకగా మారింది.ప్రధాని ప్రసంగం:12వసారి ఎర్రకోట బురుజులపై నుంచి ఈ సందర్భంగా మోదీ గారు ఎర్రకోట బురుజులపై నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇది ఆయన వరుసగా 12వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కావడం విశేషం.ప్రధాని ప్రసంగంలో వికసితభారత్ దిశగాతీసుకుంటున్న ముందడుగులు,యువతపాత్ర,నూతన ఆవిష్కరణలు ప్రధానాంశాలుగా నిలిచాయి.ఆపరేషన్‌సిందూర్ పేరుతో జరిగిన హెలికాప్టర్ విన్యాసం ఈ ఏడాది వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇది సైనికుల సేవలకు నివాళిగా అందరినీ అలరించింది.ఈతరహా ప్రదర్శనలు పౌరులగుండెల్లో దేశభక్తిని నింపుతాయి. యువత ఆధ్వర్యంలో నయా భారత్ స్ఫూర్తి ఈ వేడుకల్లో 2,500 మందికి పైగా ఎన్‌సీసీ క్యాడెట్లు,మై భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.జ్ఞానపథ్ వద్ద నయాభారత్‌లోగో ఆకారంలో వీరుకూర్చొని,దేశఅభివృద్ధికి యువత పాదస్వామ్యం ఎంత ముఖ్యమో గుర్తు చేశారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుకేవలం భూతకాల జ్ఞాపకాలకు పరిమితం కావు.ఇవి దేశం భవిష్యత్తును నిర్మించేందుకు మనలో స్ఫూర్తి నింపాలి.ప్రధాని ప్రసంగం,సైనిక విన్యాసాలు,యువతపాలు ఇవి అన్నీసమృది ఎదుగుతున్న భారత్‌ను ప్రతిబింబించాయి.

# తెలంగాణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

.ఉదయంగోల్కొండ కోటలో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. >>2

.సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ,ప్రజలకిమేలు చేయాలని ప్రతిఒక్కరూ భావించినప్పుడే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు





# ఏపీలో మహిళలకు “ఫ్రీ బస్సు” ప్రయాణం

**విజయవాడ,ఆగస్టు15:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ఉద్దేశించిన స్త్రీ శక్తి పథకం ఈ రోజు నుంచి అమలులోకి రానుంది.ఈ పథకం కింద రాష్ట్రంలోని మహిళలు,బాలికలు మరియు ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీబస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈపథకాన్ని గుంటూరు జిల్లా,తాడేపల్లి మండలం ఉండవల్లి గుహల వద్ద సాయంత్రం 4 గంటలకు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంరాష్ట్రంలో మహిళా సాధికారతకు ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం ఉచిత ప్రయాణానికి పాటించాల్సిన నియమాలు మహిళలకు ఉచితబస్సు ప్రయాణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం ఐదురకాల ఆర్టీసీబస్సులను కేటాయించింది.బస్సు ఎక్కిన తర్వాతప్రయాణికులు తమ గుర్తింపు కార్డును చూపించి,జీరో ఫేర్ టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది.ఈ టికెట్ ద్వారా ప్రయాణం ఉచితమని నిర్ధారిస్తారు.ఈ నియమం వల్ల టికెటింగ్ ప్రక్రియలో పారదర్శకత ఉంటుంది మరియు పథకం అమలు సరిగా జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.ప్రజా రవాణాలో కీలకమార్పు ఈపథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నా




యుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించి,ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత కల్పించనున్నారు.స్త్రీ శక్తి పథకం మహిళలకు రవాణా ఖర్చులను తగ్గించి, వారిఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంచుతుందని ఆశిస్తున్నారు.ఇది ప్రజారవాణా వ్యవస్థలో ఒకకీలకమైన మార్పును తీసుకురావడమే కాకుండా,మహిళల ప్రయాణ భద్రతకు కూడా భరోసా ఇస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవసందర్భంగా,దేశంలోవాడవాడల,త్రివర్ణ పతాక ఆవిష్కరణ జరుగుతున్నది.ఇందులో భాగంగా,ఆంధ్రప్రదేశ్‌లో,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆర్భాటంగా,జరుగుతున్నాయి.సీఎంచంద్రబాబు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాని ఎగరేశారు.ఈ కార్యక్రమంలో, పలువురు మంత్రులు,అధికారులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.గతంలో రైతులుపండించిన ధాన్యానికి గిట్టుబాటు దక్కడమే గగనమైన పరిస్థితుల నుంచి రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనడమే కాకుండా 24 గంటల్లో రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుసంక్షేమమే లక్ష్యంగా ఎన్నికల ముందు చేసిన అన్నదాత సుఖీభవ హామీ అమలుతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. పరిపాలన చంద్రబాబు ముందుచూపు రాష్ట్రంలోని దక్షత కలిగిన నాయుడు కారణంగా ప్రధాన జలాశయాలన్ని జలకళతో కళకళ లాడుతున్నాయన్నారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ వద్ధతులను తెలియజేస్తూ వ్యవసారంగాన్ని లాభసాటిగా చంద్రబాబు నాయుడు మార్చారన్నారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సాగునీటి సంఘాలను వునరుద్ధరించే పునరుద్ధరించడంతో పాటు రైతులకు సబ్సిడీ ధరపై ప్రేయర్లు, స్ప్రింక్లర్లు డ్రోన్లు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం మరింత పటిష్టమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఆరోపణలు కేవలం ఓటమిని అంగీకరించలేని నాయకుల నిస్సహాయతను చూపిస్తున్నాయని ఆయన విమర్శించారు.



# పోలీసులందరూ పట్టభద్రులు కావాల్సిందే



**హైదరాబాద్,ఆగస్టు15:** తెలంగాణలో పోలీసుందరికీ కనీస విద్యార్హత ఉండాలని నిర్ణయించినట్లు డిజిపిజితేందర్ అన్నారు.ఈమేరకు గురువారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంఒయు కార్యక్రమంలో తొలిసారిగా బిఆర్‌అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ,తెలంగాణ పోలీస్ ఒప్పందం చేసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పది,ఇంటర్ విద్య నభ్యసించి పోలీస్ శాఖలో ఉద్యోగులుగా చేరారని గుర్తు చేశారు.అయితే వీరందరికీ గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో రాజీ కుదుర్చుకున్నట్లు తెలిపారు. డిపార్ట్‌మెంట్ లో దాదాపు కానిస్టేబుల్, హెడ్‌కాని స్టేబుళ్ల సహా30వేల మందిగ్రాడ్యుయేషన్ పూర్తిచేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని,వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్మెంట్లో అందరూ గ్రాడ్యు యేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని జితేందర్ స్పష్టంచేశారు.దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంట >>2



# ఆకస్మిక వరదలు 45కు చేరిన మృతుల సంఖ్య

**జమ్మూకశ్మీర్,ఆగస్టు15:**జమ్మూ కశ్మీర్‌లోని కిస్త్వార్ ప్రాంతంలో సంభవించిన ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ వరదల్లో మరణించిన వారి సంఖ్య 45కు చేరింది.ఈ దుర్ఘటనలో దాదాపు 100 మంది గాయపడగా, వారికి స్థానిక ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు.ఇంకా చాలామంది గల్లంతై ఉండవచ్చని సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.వరదల తీవ్రతకు అనేక ఇళ్లు, వాహనాలు ధ్వంసం అయ్యాయి. భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.ముమ్మరంగా సహాయక చర్యలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు, ఆర్మీ,ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్‌డిఆర్‌ఎఫ్,బృందాలు నిరంతరం సహాయక చర్యలు చేపడుతున్నాయి. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలుముమ్మరం చేశాయి.బాధితులను సురక్షిత >>2

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాలో డబ్బు జమ




**హైదరాబాద్,ఆగస్టు15:**రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంద్వారా.ఆర్థికసాయంపొందుతున్నలబ్ధిదారులకు ప్రభుత్వం కీలకమైన అలర్ట్ జారీ చేసింది. ఆధార్ వివరాలు సరిగా లేని కారణంగా సుమారు 30శాతం మందికి చెల్లింపులు ఆగిపోయాయి.దీంతో వారికి ప్రభుత్వం ఒకఅవకాశం ఇచ్చింది.వారు రెండు రోజుల్లోఆధార్,బ్యాంక్‌ఖాతా వివరాలను సరిచేసుకోవాలని తెలిపింది.ఈప్రక్రియ పూర్తయితే లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమచేయడం సులభమవుతుందని చెప్పుకొచ్చింది ఆవివరాలు.రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదవారి కోసం రేవంత్‌సర్కార్ ఇందిరమ్మ ఇళ్లపథకాన్ని అ వారికి ఇంటినిర్మాణం కోసం రూ.5లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోంది.ఇల్లు కట్టుకోవడానికి జాగాలేని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయిస్తుంది.ఇప్పటికే తొలివిడత ఇందిరమ్మఇళ్లను మంజూరు చేశారు.ఇప్పుడు రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేసే పనిలో ఉన్నారు.ఇంటినిర్మాణం వివిధ దశలకు అనుకూలంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అయితే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు ఆగిపోయాయి.వారికి ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది.రెండు రోజులు అవకాశం ఇచ్చింది.ఆ వివరాలు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు నిలిచిపోయాయి. లబ్ధిదారులు బ్యాంక్‌ఖాతా నంబర్లకు ఆధార్‌లింక్ లేకపోవడం,రెండు కార్డుల్లో వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యల కారణంగా తొలి విడతఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో సుమారు 30 శాతం మందికి చెల్లింపులు ఆగిపోయాయి.వీరికోసం ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.ఈ లబ్ధిదారులు వారి ఆధార్ కార్డుల్లో తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు చివరి అవకాశం ఇచ్చింది.ఈమేరకు హౌసింగ్ సెక్రటరీ వీపీగౌతమ్ తాజాగా దీని గురించి కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశారు. >>2

# ఈనెల 17 నుంచి బిహార్ లో రాహుల్ యాత్ర

**న్యూఢిల్లీ,ఆగస్టు15:**కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటర్ అధికార్ యాత్రను ప్రారంభించనున్నారు.ఈ నెల 17న ప్రారంభం కానున్న ఈ యాత్ర,సెప్టెంబర్ 1న బిహార్ రాజధాని పట్నాలోని గాంధీ మైదానంలో జరగనున్న భారీ బహిరంగ సభతో ముగుస్తుంది.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓట్ చోరీజరిగిందంటూ ఎన్నికల కమిషన్‌పై ఆరోపణలు చేసిన రాహుల్,ఈ యాత్ర ద్వారా పారదర్శక ఓటర్ల జాబితా కోసం తమఉద్యమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. ఓట్ చోరీ ఆరోపణలు,ఉద్యమ విస్తరణ రాహుల్ గాంధీ,ఎన్నికల ఫలితాలపై ఓట్ చోరీ ఆరోపణలు చేసిన నేపథ్యంలో,ఈ యాత్ర ప్రాధాన్యత సంతరించుకుంది.పారదర్శక ఎన్నికల ప్రక్రియ కోసం ప్రజలను చైతన్యవంతం చేయడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యం.రానున్న రోజుల్లో ఓట్ చోరీ ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు కాంగ్రెస్ మరిన్ని ర్యాలీలు,సభలు నిర్వహించాలని సిద్ధమవుతోంది.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో తమ పార్టీపై నమ్మకం పెంచుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది.బిహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు రాహుల్ గాంధీ యాత్ర బిహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే



అవకాశం ఉంది.లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తోంది.ఓటర్ అధికార్ యాత్ర ద్వారా యువతను,సామాన్య ప్రజలను ఆకట్టుకుని,తిరిగి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వంఆశిస్తోంది. ఈయాత్ర బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతవరకు తోడ్పడుతుందో చూడాలి.



# రేడియో కాలర్స్ పై దృష్టి సారించని అటవీ శాఖ.. పులుల గుర్తింపులో కీలకపాత్ర

**హైదరాబాద్,ఆగస్టు15:** పెద్ద పులులు సంరక్షణలోకీలక పాత్రపోషించే రేడియోకాలర్స్ వినియోగంలో రాష్ట్ర అటవీశాఖ అంతకగా దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.పులులు,చిరుతలు ఎక్కడైనా చిక్కినా లేదా ఏదైనా ఘటనలో దొరికినా వెంటనే వాటికి రేడియోకాలర్స్ అమర్చి వాటిని కదలికలను గమనిస్తూ వాటి రక్షణ నిమిత్తం తగుచర్యలు తీసుకుంటారు.మహారాష్ట్రతోపాటుపలు ఇతర రాష్ట్రాల్లో వీటినివినియోగం సమర్థవంతంగా ఉండగా రాష్ట్రఅటవీ శాఖమాత్రం వీటి వినియోగంపై అంతగా దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ఇప్పటి వరకు ఈ రేడియో కాలర్స్ ను పులులకు అమర్చిన దాఖలాలు లేవని సమాచారం.ఇటీవల కాలంలో రెండు చిరుతలను పట్టుకోగా వాటికి ఈ >>2

## పోలీసులందరూ పట్టభద్రులు కావాల్సిందే

>> ఇక అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే మనం ఉత్తమ స్థానంలో ఉన్నా మని చెప్పారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో,పలు పోస్టుల్లో పనిచేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు.పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం,మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు.అలాంటి వారికి తమ యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పి స్తున్నామన్నారు.అంతే కాకుండా వీళ్లకు అదనంగా పోలీసింగ్ కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు.ఒకవైపు విధులు నిర్వ హిస్తూనే.మరోవైపు చదువుకునే వెసులుబాటు కల్పించనున్నామని తెలిపారు.పోలీస్ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను పోలీస్ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నట్లు విసిఘంటాచక్రపాణిపేర్కొన్నారు.

## పులుల గుర్తింపులో కీలకపాత్ర

>> రేడియో కాలర్స్ ను అమర్చలేదని తెలిసింది.ఎవరైనా దాతలు ముందుకు వచ్చే అవకాశం రేడియో కాలర్ ఖరీదు రూ.1 లక్షల నుంచి 1.50 వరకు ఉండగా ఆ మొత్తాన్ని వెచ్చించలేకనో ఇతర కారణాలతో వీటిని కోనుగోలు చేసేందుకు అధికారులు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. వీటి కోనుగోళ్లకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చేఅవకాశం కోసంఅధికారులు ఎదురుచూస్తున్నట్లు సమాచారం.అమ్రా బాద్లో టైగర్ సంఖ్య 38కి చేరుకోగా,అక్కడ పులుల వృద్ధికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.అదే కవ్వాల్ టైగర్ రిజర్వు రిజర్వులో ఒక్క రెసిడెంట్ (టైగర్ స్థిర నివాసం ఏర్పరుచుకున్న పులి) కూడా లేక పోవడం గత పదేళ్ళలో ఈ ప్రాంతంల మూడు నాలుగు,పులులు వేటగాళ్ళ ఉచ్చులకు బలికావడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.ఈ అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా గతంలో పట్టుపడిన పులులు రక్షణ చర్యలతో పాటు వాటి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా చర్యలు అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాలో డబ్బు జమ

>> ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు ఇకపై డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) ద్వారా చెల్లింపులు జరుగుతాయని అధికారులు తెలిపారు.వివరాలను సేకరించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ఇండియా (ఎన్పీసీఐ),ఏపీబీఎస్ (ఆధార్ పేమెంట్ బ్రిడ్జి సిస్టం) ద్వారా డబ్బులు చెల్లిస్తారు.దీంతో లబ్ధిదారుల జాబితాలో.ఆధార్కార్డుల్లో తప్పులున్న వారి వివరాలను సేకరించి సరిచేయాలని కలెక్టర్లకు వీపీ గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు.పేర్లు,ఆధార్ నంబర్లను అప్డేట్ చేయాలని చెప్పారు. దీని కోసం ఆధార్ హెల్ప్ లైన్ నంబర్లు, సిబ్బంది సహాయం తీసు కోవాలని తెలిపారు.పేర్ల మార్పు కోసం ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లకు రెండు రోజుల సమయం ఇచ్చారు.ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లలో పేర్లు మార్చుకునేందుకు రెండు రోజులపాటు అవకాశం ఇచ్చామని వీపీ గౌతమ్ తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత పంచాయతీ సెక్రటరీ,వార్డ్ ఆఫీసర్ లాగిన్లో కొత్త వివరాలు కనిపి స్తాయని,ఆ తర్వాత లబ్ధిదారులు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం సులభమవుతుందని తెలి పారు. ఈక్రమంలో లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ వివరాలను సరి చేసుకోవాలని సూచించారు.

## ఆకస్మిక వరదలు 45కు చేరిన మృతుల సంఖ్య

>> ప్రాంతాలకు తరలించడం,వారికి ఆహారం,వైద్య సదుపాయాలను అందించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సహాయక బృందాలకు అవసరమైన అన్ని వనరులను సమకూరుస్తోంది.ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది.లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేసి, వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులు సూచించారు. వరదల కారణంగా విద్యుత్,రవాణా వ్యవస్థలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి అధికారులు కృషి చేస్తున్నారు.ఈ విపత్తు నుంచి కోలుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని హామీ ఇచ్చింది.

## తెలంగాణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


>> తెలంగాణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.శుక్రవారం ఉదయం గోల్కొండ కోటలో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం రేవంత్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ ఘనత గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రుల తోపాటు అధికారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ,ప్రజలకిమేలు చేయాలని ప్రతిఒక్కరూ భావించినప్పుడే నిజమైన స్వాతంత్ర్య ఫలాలను అనుభవించగలమని మంత్రులు పేర్కొన్నారు.

## తెలంగాణ మళ్లీ స్వాతంత్రం కోల్పోతోంది



**హైదరాబాద్,ఆగస్టు15:** తెలంగాణ రాష్ట్రం మళ్ళీ పరాయి పాలనలోకి వెళ్తుందేమోనన్న ఆందోళన పెరుగుతోంది.మాజీమంత్రి కేటీఆర్ అభిప్రాయం ప్రకారం,రాష్ట్రంలో ఇప్పుడు ఢిల్లీ కేంద్రంగా కిరాయి పాలన నడుస్తోందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి ప్రతి చిన్న పనికి ఢిల్లీకి వెళ్లడం,అక్కడి ఆదేశాల కోసం ఎదురు చూడడం రాష్ట్రస్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు.తెలంగాణ సాధించుకున్న స్వాతంత్రం,స్వేచ్ఛ ఇప్పుడు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.రాష్ట్ర సంక్షేమం,అభివృద్ధి పై ఆందోళన ప్రస్తుత ప్రభుత్వం పాలనలో తెలంగాణ సంక్షేమ పథకాల అమలులో వెనుకబడిందని, పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు ఇప్పుడు ఆగిపోవడం లేదా నెమ్మదిగా సాగడం వల్ల రాష్ట్ర ప్రజలు నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. దీనికి కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ఆయనస్పష్టం చేశారు.స్వయం పాలన లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణకు శ్రీరామ రక్షనాయకత్వం ఈ సంక్షోభ సమయంలో తెలంగాణకు నిజమైన రక్ష బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్ నాయకత్వమే అని కటీఆర్ బలంగానొక్కి చెప్పారు.తెలంగాణ ప్రజల రాజకీయ అస్తిత్వం,ఆత్మగౌరవం నిలబెట్టే శక్తి బీఆర్ఎస్కు మాత్రమేఉందని అన్నారు. పరాయి పాలన నుండి తెలంగాణను కాపాడి,తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి బీఆర్ఎస్ పోరాడుతుందని ఆయన తెలియజేశారు.రాష్ట్రం తన స్వాతంత్ర్యాన్ని,స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ నాయకత్వం అవసర మని ఆయన వ్యాఖ్యానించారు.

## శ్రీకాకుళంలో ఘోరం .. ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన చేసి భార్య




**శ్రీకాకుళం,ఆగస్టు15:**ప్రస్తుత సమాజంలో నేరాలు,ఘోరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.ఇందులో వయసు, స్థాయి, నేపథ్యం ఏమాత్రం పరిశీలన కాకుండా కొన్ని దారుణ ఘటనలు వెలుగులోకి వస్తుంటాయి.అలాంటిదే ఒక మిస్టరీ సంఘటన శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలంలో ఒక అతి భయంకరమైన హత్య ఘటనచోటు చేసుకుంది.వివాహేతర సంబంధం కారణంగా భార్య తన భర్తను హతమార్చిన కేసు స్థానికులను షాక్కి గురిచేసింది.టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు తెలిపిన వివరాల ప్రకారం..నల్లి రాజు (34)కు ఎనిమిదేళ్ల క్రితం మోనిక అనే యువతితో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.అయితే ఇటీవల మోనికకు ఊరికి చెందిన గుండ ఉదయ్ కుమార్తో వివాహేతర సంబంధం ఏర్పడింది.ఈ విషయం మోనిక భర్తకుతెలిసి మోనికను మందలించాడు, అయితే మోనికలో మార్పురాకపోగా ప్రియుడితో కలిసి భర్త అడ్డు తొలగించాలని ప్లాన్ వేసింది. ఉదయ్కుమార్ కూడా తన భార్యకు విడాకులిచ్చి ఇద్దరూ కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయ్కుమార్ ఆడవేషం ధరించి రాజును రాత్రివేళ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లడానికి వాట్సప్లో మెసేజ్లు పంపించాడు. రాజు తిరస్కరించడం తోఈప్రయత్నం విఫలమైంది.రాజు మత్తులో ఉండగా ఇంట్లోనే చంపాలని మరో కుట్ర పన్నారు.అనంతరం ఇంట్లోనే రెండు రోజుల పాటు మోనిక భర్త రాజుకు ఆహారంలో నిద్రమాత్రలు కలిపింది.స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు ఆగస్టు 5వ తేదీన అర్ధరాత్రి రాజు నిద్రపోయిన తర్వాత ఉదయ్తోపాటు మల్లిఖార్జున్ అనే మరో వ్యక్తికి ఫోన్ చేసి పిలిపించింది. నిద్రలో ఉన్న రాజు కాళ్లను మోనిక,మల్లిఖార్జున్ కదలకుండా గట్టిగా పట్టుకోగా,ఉదయ్ అతని ముఖంపై దిండుతో అదిమి ఊపిరిఆడకుండా చేసి హత్య చేశారు.ఆ తర్వాత రాజు బైక్ను స్థానిక ఎస్సీ కాలనీలో ఉంచారు.ఉదయ్,మల్లికార్జున్లు మరో బైక్పై రాజు మృతదేహాన్ని తీసుకొచ్చి రాజు బైక్ ఉంచిన ప్రాంతంలో పడేసి వెళ్లిపోయారు.ఈ తర్వాత భర్త కనిపించడంలేదంటూ మోనిక కుటుంబ సభ్యులకు ఫోన్చేసినాటకం మొదలెటింది.ఆగస్టు 7న ఉదయం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.మోనిక ఫిర్యాదుమేరకు పోలీసులు కేసుపెట్టారు.సీసీకెమెరాలు పరిశీలించగా అసలు గుట్టురట్టైంది.దీంతో ఉదయ్కుమార్,మల్లికార్జున్తోపాటు మోనికను అరెస్ట్ చేసి తమదైన శైలిలో ప్రశ్నించగా నేరం అంగీకరించారు.

## పుతిన్‌తో చర్చలు విఫలమైతే భారత్‌పై మరిన్ని సుంకాలు: స్కాట్ బెస్సెంట్




**వాషింగ్టన్,ఆగస్టు15:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం అలాస్కాలో జరగనున్న చర్చలు విఫలమైతే భారత్‌పై అదనంగా మరోసారి అమెరికా ప్రభుత్వం సుంకాలు విధిస్తుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ హెచ్చరించారు.బుధవారం బ్లూమ్‌బర్గ్ టీవీతో ఆయన మాట్లాడుతూ ట్రంప్,పుతిన్ మధ్య అలాస్కాలో జరగనున్న చర్చలు అనుకూల ఫలితాలు సాధించడంలో విఫలమైన పక్షంలో భారత్‌పై అదనపు సుంకాలు వడ్డించక తప్పదని ఆయన అన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అదనంగా సుంకాలు విధించామని, పరిస్థితి తమకు అనుకూలంగా లేకపోతే భారత్‌పై మరోసారి అదనపు సుంకాలు విధించడమో లేదా ఆంక్షలు విధించడమో తమ ప్రభుత్వం చేపడుతుందని స్కాట్ హెచ్చరించారు.భారత్‌పై మొదట 25 శాతం సుంకాలు విధించిన అధ్యక్షుడు ట్రంప్.రష్యా నుంచి చమురును, ఆయుధాలను కొనుగోలు చేస్తున్నందుకు మరో 25 శాతం సుంకాలను జరిమానాగా విధించారు.ఉక్రెయిన్‌తో యుద్ధం సాగిస్తున్న రష్యాకు భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది.అమెరికా విధించిన సుంకాలు మొత్తంగా 50 శాతానికి పెరిగిపోవడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది.ఇంత భారీ స్థాయిలో సుంకాలు విధించడాన్నిఅన్యాయం,అసంబద్ధంగా భారత్ అభివర్ణిస్తూ తమ జాతీయ ఇంధన భద్రత కోసం చమురు దిగుమతులు అనివార్యమని సమర్థించుకుంది.

## హాట్ హాట్ గా తెలుగు రాష్ట్రాల సీఎంల వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఆగస్టు15:** తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య నీటి వాటాలపై జరుగుతున్న చర్చ తీవ్ర వివాదానికి దారి తీస్తోంది.ముఖ్యంగా బనకచర్ల ప్రాజెక్టు,గోదావరికృష్ణా నదుల నీటి వాటాలపై వారి వ్యాఖ్యలు ఉద్రిక్తతను పెంచుతున్నాయి.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బనకచర్ల ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని చెబుతుంటే,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తమ రాష్ట్ర అవసరాలు తీరిన తర్వాతే ఇతర రాష్ట్రాలకు నీరు ఇస్తామని స్పష్టం చేస్తున్నారు.వ్యూహాలతో కూడిన నిర్ణయాలు ఈ నీటి వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తికరంగా మారాయి.గోదావరికృష్ణా నదుల నీటి వాటాలపై వ్యూహాలు, ఎత్తుగడలతో నిర్ణయాలు తీసుకుంటామని ఆయన చెప్పడం రెండు రాష్ట్రాల మధ్య జల జగడం ఇప్పట్లో తేలే అవకాశం లేదని సూచిస్తోంది.ఈ వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య భవిష్యత్తులో మరింత ఉద్రిక్తతకు దారి తీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుండడంతో పరిష్కారం అంత సులభం కాదని తెలుస్తోంది.పరిష్కారం కోసం ఎదురుచూపు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదం పాతదే అయినా,ముఖ్యమంత్రుల తాజా వ్యాఖ్యలు ఈ సమస్యను మళ్ళీ వెలుగులోకి తెచ్చాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్నారు. గతంలో ఉన్న సమస్యలు, ఒప్పందాలను పరిష్కరించే దిశగా కాకుండా,కొత్తగా వ్యూహాలు,ఎత్తుగడలు అవలంబిస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం ఈ వివాదం మరింత సంక్లిష్టమయ్యే అవకాశాన్ని సూచిస్తోంది.ఈపరిణామాలు రెండురాష్ట్రాల మధ్య శాంతియుత మైన చర్చకు బదులు,మరింత ఘర్షణకు దారి తీస్తాయాఅని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ వివాదం ఎప్పుడు,ఎలా ముగుస్తుందో వేచిచూడాలి.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన. రెడ్ అలర్ట్ జారీ



గత పదిరోజులుగా దేశంలో పలురాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ప్రత్యేకంగా రెండుతెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే విస్తారంగావర్షాలు కురుస్తున్నాయి.దీంతో తెలంగాణలోని కొన్ని జిల్లాలకు ప్రభుత్వం స్కూళ్లకు సెలవులను ఇచ్చింది.తాజాగా బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల మరోమూడురోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది.ఆ అల్పపీడనం మరింత బలపడిఒడిశా దిశగా కదులుతుంది. దీంతో ఉత్తరకోస్తాంధ్ర,దక్షిణఒడిశా,తెలంగాణలో భారీవర్షాలుకురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.దీంతో తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్అలర్ట్ జారీచేసింది.తెలంగాణలో పలురాష్ట్రాలకు వానముప్పు తెలంగాణలోని నల్గొండ,యాదాద్రి భువనగిరి,నాగర్ కర్నూల్,నారాయణ పేట,జోగులాంబగద్వాల,వనపర్తి, మహబూబ్‌నగర్,వరంగల్,నిజామాబాద్, కరీంనగర్, రంగారెడ్డి,ఆదిలాబాద్,కొమురంభీం ఆసిఫాబాద్,ములుగు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ రెడ్అలర్ట్ జారీచేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.ఆంధ్రప్రదేశ్లో మన్యం,అనకాపల్లి,విశాఖపట్నం,శ్రీకాకుళం,విజయనగరం,అల్లూరిసీతారామరాజు,పార్వతీపురం,నెల్లూరు,పశ్చిమగోదావరి,కాకినాడ,తూర్పుగోదావరి,ఒంగోలు,నెల్లూరు,తిరుపతి,ప్రకాశం,కడప,అనంతపురంజిల్లాల్లో మోస్తరువర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.అధికారులు అవసరమైతే తప్ప బయటకు రావద్దని,మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## వెంకటేష్.. త్రివిక్రమ్ కొత్త సినిమా ప్రారంభం



**టాలీవుడ్,ఆగస్టు15:** టాలీవుడ్ సీనియర్ హీరో దగ్గుబాటి వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో కొత్త సినిమా ప్రారంభం కావడం సినీ పరిశ్రమలో పెద్ద వార్తగా మారింది.ఈ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఇవాళ ఘనంగా నిర్వహించారు.హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకం పై ఎస్.రాధాకృష్ణ నిర్మించబోతున్న ఈ చిత్రం వెంకటేశ్ కెరీర్‌లో 77వ సినిమాగా నిలుస్తుంది.ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు శుభారంభం అయ్యాయి.త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు మేకర్స్ తెలిపారు.ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెలువడనున్నాయి.వెంకటేశ్–త్రివిక్రమ్ కాంబినేషన్‌కు గల ప్రత్యేకతను అభిమానులు బాగా గుర్తుంచుకున్నారు. గతంలో మల్లీశ్వరి,నువ్వు నాకు నచ్చావ్ వంటి సూపర్ హిట్ చిత్రాలకు త్రివిక్రమ్ మాటల రచయితగా పనిచేశారు.ఆ సినిమాలు ఇప్పటికీ టాలీవుడ్‌లో క్లాసిక్ లవ్ స్టోరీస్‌గా గుర్తింపు పొందాయి.ఇప్పుడు ఆ ఇద్దరూ హీరో–డైరెక్టర్ కాంబినేషన్‌లో (త్రివిక్రమ్ దర్శకత్వంలో) కలవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని రగిలిస్తోంది.ఆయన కెరీర్‌కు మరో మైలురాయి త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో ప్రత్యేకమైన స్టైల్ ఉన్న దర్శకుడు,రచయిత.ఆయన కథల్లో ఉన్న హాస్యం,హృద్యమైన కుటుంబ సన్నివేశాలు,హృదయాన్ని తాకే డైలాగులు ప్రత్యేక ఆకర్షణ. వెంకటేశ్ సహజమైన నటన,ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇమేజ్‌తో కలిస్తే ఈ సినిమా తప్పకుండా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం అభిమానులకు ఉంది.ఇటీవల సంక్రాంతికి వచ్చిన "సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేశ్ మంచి విజయాన్ని అందుకున్నారు. ఆయనపై మళ్లీ భారీ అంచనాలు పెరిగాయి.అలాంటి సమయంలో త్రివిక్రమ్‌తో సినిమా చేయడం ఆయన కెరీర్‌కు మరో మైలురాయిగా భావించబడుతోంది.ఈ కొత్త ప్రాజెక్ట్ కథ,తారాగణం,టెక్నీషియన్ బృందం వంటి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.



## సినీ పరిశ్రమలో ఎవరూ కలిసి లేరు..ఇక్కడ ఎవరి కుంపటి వాళ్లదే

**టాలీవుడ్,ఆగస్టు15:**నిన్న జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో తెలుగు సినీ పరిశ్రమలోని అంతర్గత విభేదాలపై నిర్మాత అల్లు అరవింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమం సైమా బృందం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ వేడుకలో జాతీయ అవార్డులు గెలుచుకున్న తెలుగు సినీ ప్రముఖులను సత్కరించారు.ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ,ఈ ఏడాది జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమాలకు ఏకంగా ఏడు అవార్డులు వచ్చాయి.ఇది మనందరికీ గర్వకారణం.ఈ విజయాన్ని గుర్తించి,సత్కరించడం కోసం సైమా ముందుకు రావడం ప్రశంసనీయం. కానీ తెలుగు సినీ పరిశ్రమ నుంచి మాత్రం దీనిపై ఎలాంటి పెద్ద స్థాయి స్పందన కనిపించలేదు" అని అల్లు అరవింద్ వ్యాఖ్యానించారు.ఎందుకంటే ఇక్కడ ఎవరి కుంపటి వాళ్లదే ఇది నిజానికి మనందరం కలిసి పండగలా జరుపుకోవాల్సిన సందర్భం.తెలుగు సినిమా దేశవ్యాప్తంగా,ప్రపంచవ్యాప్తంగా తన ప్రతిభను నిరూపించుకుంటోంది. అలాంటప్పుడు ఈ విజయాన్ని ఘనంగా జరుపుకోవాలి. కానీ దురదృష్టవశాత్తూ అలాంటి ఐకమత్యం మన పరిశ్రమలో లేదు.ఎందుకంటే ఇక్కడ ఎవరి కుంపటి వాళ్లదే.ఒక్కో క్యాంప్,ఒక్కో గ్రూప్ తమ పరిధిలోనే ఉండిపోతుంది.ఈ కారణంగానే మనం కలిసి మంచి పనులు చేయలేకపోతున్నాం" అని స్పష్టం చేశారు.తెలుగు సినీ పరిశ్రమలో ఎవరూ కలిసి లేరని..షాకింగ్ కామెంట్స్ చేశారు.

## నా కెరీర్ ధోనీ వల్లే నాశనం అయ్యింది



తాజాగా ఓఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ తన కెరీర్ క్షీణతకు గల కారణాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కారణంగానే తన కెరీర్ ముందుకు సాగలేదని,మళ్లీ జట్టులోకి రావడానికి అవకాశం లభించలేదని ఆయన తెలిపారు.అప్పుడు భారత జట్టుకు కోచ్‌గా ఉన్న గ్యారీ కిర్‌స్టెన్ కూడా పరోక్షంగా ఇదే విషయాన్ని చెప్పారని వెల్లడించాడు.కెప్టెన్‌గా తుది జట్టును ఎంచుకునే హక్కు ధోనీకి ఉందని, అతన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టం చేశాడు.శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో నా అన్న యూసఫ్ పఠాన్‌తో కలిసి నేను అద్భుతమైన విజయాన్ని అందించా.కేవలం 2728 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించాం.మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేసిన తర్వాత కూడా నన్ను ఏడాది పట్టు పక్కనపెట్టారు.ఆ సిరీస్ అనంతరం న్యూజిలాండ్ పర్యటనలో నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు.తుది జట్టు ఎంపిక తుది నిర్ణయం కెప్టెన్‌దే ఈ విషయం గురించి నేను అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగాను. నన్ను పక్కనపెట్టడానికి గల కారణం ఏంటని ప్రశ్నించాను.కిర్‌స్టెన్ నాకు రెండు కారణాలు చెప్పారు. కొన్ని విషయాలు నా చేతుల్లో లేవని చెప్పిన ఆయన,తుది జట్టు ఎంపిక తుది నిర్ణయం కెప్టెన్‌దే అని వెల్లడించాడు.అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు.రెండో కారణంగా.ఏడో స్థానంలో జట్టుకు ఒక బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కావాలని జట్టు భావిస్తుందని తెలిపాడు.నాసోదరుడు యూసఫ్‌పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్.నేను బౌలింగ్ ఆల్‌రౌండర్.జట్టులో ఒకరికే స్థానం ఉందని వారు భావించారు.తుది జట్టు ఎంపికలో కెప్టెన్‌దే తుది నిర్ణయం.ఇక ధోనీ తీసుకున్న నిర్ణయం సరైనదా? కాదా?నేను చెప్పాలనుకోవడం లేదు.అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.



## అసెంబ్లీలో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేల మధ్య ఘర్షణ

**న్యూఢిల్లీ,ఆగస్టు15:** ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేల మధ్యఅసెంబ్లీలో ఘర్షణ జరిగింది.ఒక ఎమ్మెల్యే మరో ఎమ్మెల్యేను కొట్టేందుకు తన సీటు నుంచి పైకి లేచి ముందుకు వచ్చారు.అయితే మిగతా సభ్యులు జోక్యం చేసుకున్నారు.ఆ ఎమ్మెల్యేను నిలువరించారు.ఈవీడియోక్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈసంఘటన జరిగింది.ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో వర్షాకాల సమావేశాలు జరుగుతున్నాయి. బుధవారం విజన్ 2047 పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా అధికార పార్టీ తరపున ఎవరు మాట్లాడాలో నిర్ణయించే సమయంలో బీజేపీ ఎమ్మెల్యేల మధ్యవాదన ప్రారంభమైంది. కాగా, వారణాసి బీజేపీ ఎమ్మెల్యే సౌరభ్ శ్రీవాస్తవతో మథుర బీజేపీ ఎమ్మెల్యే రాజేష్ చౌదరి తీవ్ర వాగ్వాదానికి దిగారు.ఆయనతన పేరును స్పీకర్‌కు ఫార్వార్డ్ చేయడం లేదని రాజేష్ చౌదరి ఆరోపించారు.ముందు సీటులో కూర్చొన్నసౌరభ్ శ్రీవాస్తవపై దాడి చేసేందుకు తన సీటు నుంచి పైకి లేచారు.అయితే మిగతా సభ్యులు రాజేష్ చౌదరిని సముదాయించారు.ఆయన దాడి చేయకుండా నిలువరించారు.మరోవైపు ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈ సంఘటనపై స్పందించారు.ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఘర్షణ పడిన వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు.అసభ్యకరమైన ప్రవర్తన అసభ్యకరమైన భాషను ఉపయోగించే నాయకులను బీజేపీ ప్రోత్సహిస్తున్నది అని విమర్శించారు.ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఫామ్‌హౌస్‌లో గుట్టుగా డ్రగ్స్ పార్టీ

**హైదరాబాద్,ఆగస్టు 15:** హైదరాబాద్ నగర శివారులోని ఓఫామ్‌హౌస్ ఆప్రాంగణంలోచాలా కార్లు ఆగి ఉన్నాయి.వాళ్లు చూడటానికి ఇక్కడి వాళ్లు అస్సలేకాదు.ఫుల్‌సౌండ్.డ్యాన్సులు చేస్తూఎంజాయ్ చేస్తున్నారు.కట్‌చేస్తే.పోలీసులు ఎంట్రీ ఇచ్చారు.ఇంకేముంది.వాళ్ల అసలు బండారం బయటపడింది.ఫామ్‌హౌస్ లో గుట్టుచప్పుడు కాకుండా లిక్కర్,డ్రగ్స్ పార్టీ జరుపుకుంటూ 51మంది ఆఫ్రికన్లు పట్టుబడటం సంచలనంగా మారింది.వీరిలో 37 మందిమహిళలు ఉన్నారు.వివరాల ప్రకారం.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారంలోని ఫామ్ హౌస్‌లో ఆఫ్రికన్ దేశస్తులు పార్టీ ఏర్పాటు చేసుకున్నారు.ఈ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ ,లిక్కర్ పార్టీ జరుగుతోందని ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందిందిదీంతో వారు నార్కోటిక్ బ్యూరో అధికారులతో కలిసిఫామ్‌హౌస్ పైదాడులు నిర్వహించారు.దీనిలో51 మందికి పైగాఆఫ్రికా దేశస్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులుఫామ్‌హౌస్‌లోతనిఖీలుచేపట్టగా.సంచలన విషయాలు వెలుగుచూశాయి.ముగ్గురికి పాజిటివ్ నిర్ధారణఈ పార్టీలో పాల్గొన్న మొత్తం 51మంది ఆఫ్రికన్లను అదపులోకి తీసుకున్నారు.

